

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపర్ పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కర్నూలు, డోన్, ఆత్మకూరు, కల్లూరు	- 99854 09260
కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు	- 9985411379
ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు	- 9985171793
నంద్యాల, పాణ్యం, ఆళ్ళగడ్డ, బనగానపల్లె	- 9985411377

అరకొర మద్దతు



పెంచికలపాడులో తక్కువ ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్న పత్తి

కేంద్రం ప్రస్తుత ఖరీఫ్‌లో రైతులు సాగు చేసే పంటలకు నిర్ణయించిన మద్దతు ధరల వివరాలు క్వింటానికి

పంట పేరు	మద్దతు ధర (రూ.లలో)
పత్తి - పొడుగు రకం	రూ.7,521
పత్తి- మధ్య రకం	రూ.7,121
వరి- గ్రేడ్ ఏ	రూ.7,320
వరి-కామన్ రకం	రూ.2,300
జొన్న హైబ్రిడ్	రూ.3,371
జొన్న-మాల్‌బండి	రూ.3,421
సజ్జ	రూ.2,615
రాగులు	రూ.4,290
మొక్కజొన్న	రూ.2,225
కంది	రూ.7,550
పెసర	రూ.8,682
మినుములు	రూ.7,400
వేరుశనగ	రూ.6,783
పొద్దుతిరుగుడు	రూ.7,280
సోయాబీన్	రూ.4,892
నువ్వులు	రూ.9,267



- కేంద్రం నిర్ణయంపట్ల రైతుల అసంతృప్తి
- సాగు ఖర్చు బారెడు.. మద్దతు మాత్రం మూరెడు
- కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటన
- ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేయని వైనం

కర్నూలు(అగ్రికల్చర్), జూలై 4:

అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం నామ్‌కే వాస్తేగా మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకుంటోందనే విమర్శ ఉంది. ఏటా ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు కేంద్ర ప్రభుత్వం ఏ పంటకు ఎంత ధర గిట్టుబాటు అవుతుందో అంచనా వేసి మద్దతు ధర ప్రకటించడం ఆనవాయితీ. అయితే.. వాతావరణ పరిస్థితులు అనుకూలించని సమయంలో పంట నష్టపోతే గిట్టుబాటు ధర ఎంత ఇవ్వాలనే ఆలోచనతో మద్దతు ధరను ప్రకటించకపోవడంపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అట్లాగే కేవలం కొన్ని పంటలకే కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించడం పట్ల రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కూరగాయలతో పాటు ఆహార వాణిజ్య పంటలు సాగు చేస్తుండగా.. కేంద్ర ప్రభుత్వం మాత్రం పది రోజుల క్రితం కేవలం 13 పంటలకు మాత్రమే మద్దతు ధరను ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కష్టాలను గుర్తించి ప్రతి పంటకు ఎంత మద్దతు ధర ఇస్తే.. గిట్టుబాటు అవుతుందో నిర్ణయించి ఆ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులను పంపినా పరిగణనలోకి తీసుకోవడం లేదు. వరి పంటకు క్వింటం ధాన్యానికి రూ.3వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేస్తే.. కేవలం రూ.2,300కే పరిమితం చేయడంపై సర్వత్రా నిరసన వ్యక్తం అవుతోంది.

ఆహార ధాన్యాలైన వరి, మొక్కజొన్న, కొర్ర, సజ్జ, జొన్న తదితర పంటలకు కేంద్రం బొటాబోటి మద్దతు ధరలే లభించాయి. వాణిజ్య పంటల్లో పత్తి, వేరుశనగ, మొక్కజొన్న తదితర వాటికి నామమాత్రంగానే మద్దతు ధర ఇస్తోంది. జిల్లాలో ఖరీఫ్‌లో లక్ష ఎకరాల్లో కూరగాయల పంటలు సాగవుతున్నాయి. ప్రతిసారి టమోటా, మిర్చి, ఉల్లి పంటలను సాగు చేస్తున్నా కర్నూలు, నంద్యాల జిల్లాలోని 60వేల మంది రైతులు మద్దతు ధర ఈసారైనా ప్రకటిస్తుందోనని రైతులు ఎదురు చూశారు. అయితే.. వారికి కేంద్ర నిర్ణయం నిరాశను మిగిల్చింది. పత్తిపంట సాగులో రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉన్న కర్నూలు జిల్లాలోని రైతులు ఏటా నష్టపోతూనే ఉన్నారు. కేంద్ర సంస్థ సీసీఐ బహిరంగ మార్కెట్‌లో అందించే ధర కంటే తక్కువ ధరకే కొనుగోలు చేస్తుండటంపై వారిలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. పత్తి పంటకు క్వింటానికి కేంద్రం కేవలం రూ.7,521 మాత్రమే మద్దతు ధరగా నిర్ణయించింది. ఎకరాకు 12 క్వింటాళ్ల దాకా ఉత్పత్తి రైతులకు అందుతుందని, ఈ ధర వల్ల రైతులకు లాభం ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. అయితే గత ఐదు సంవత్సరాలుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో అతివృష్టి, అనావృష్టి కారణంగా ఎకరాకు మూడు, నాలుగు క్వింటాళ్లకు మించి రైతు చేతికి అందలేదు. అదే విధంగా వరి పంటకు క్వింటానికి రూ.2,300 మాత్రమే మద్దతు ధరగా ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.3వేలను అందిస్తేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని సిఫారసు చేసింది. ఈ సిఫారసును కేంద్రం ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోలేదు.

దళారులే దిక్కు



కర్నూలు మార్కెట్‌యార్డులో విక్రయానికి తెచ్చిన వేరుశనగ కాయలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో కూరగాయల పంటలతో కలిపి దాదాపు 30 పంటలకుపైబడే రైతులు సాగు చేస్తున్నారు. అయితే.. కేంద్ర ప్రభుత్వం మాత్రం కేవలం 13 పంటలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని వాటికి అరకొర మద్దతు ధరలను ప్రకటిస్తోంది. రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో కూరగాయల పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ఉల్లి, టమోటా, మిర్చి పంటలు లక్ష ఎకరాల్లో సాగవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రకృతి వైపరీత్యాల కారణంగా భారీ స్థాయిలో పంట నష్టం జరుగుతోంది. ఓ వైపు పంట నష్టం, ఇంకో వైపు రైతులంతా ఈ పంటలనే ఎక్కువగా సాగు చేయడంతో ధర పూర్తిగా తగ్గిపోవడం.. ఈ రెండు కారణాలతో కేంద్రం ప్రకటించిన మద్దతు ధర వల్ల రైతులకు ఏ మాత్రం ప్రయోజనం కలగడం లేదు. పంట దిగుబడులను మార్కెట్‌కు తీసుకెళ్లేందు కోసం రవాణా ఖర్చులుకూడా గిట్టుబాటు కావడం లేదు.

మద్దతు ధర అమలు చేస్తాం

కేంద్రం ప్రకటించిన వివిధ పంటల మద్దతు ధరలు రైతులకు ఖచ్చితంగా అందిస్తాం. మార్కెట్ యార్డులో రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న రైతులను కట్టడి చేస్తున్నాము. వారు మద్దతు ధర ఇవ్వకుంటే చర్యలు తీసుకుంటున్నాం.

నారాయణమూర్తి, ఏడీఎం

అంతా కాగితాల్లోనే

కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు రైతులకు ఏ మాత్రం అందడం లేదు. అంతా కాగితాల్లో కనిపించడం తప్పితే.. ఆచరణలో రైతులకు ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చడం లేదు. వ్యాపారులను అధికారులు కట్టడం చేయడం లేదు. **- రామకృష్ణ, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి**



పక్క రాష్ట్రాల నుంచి కర్నూలు యార్డుకు తెచ్చిన వాము

వ్యాపారులను కట్టడి చేయని మద్దతు ధర

పత్తి పంటకు కేంద్రం ప్రకటించిన క్వింటం రూ.7,521 దక్కించుకుందామని కర్నూలు మండల పరిధిలో పెంచికలపాడులో సీసీఐ ఏర్పాటు చేసిన కేంద్రానికి రైతులు పత్తిని తీసుకుని వెళితే.. రకరకాల కొర్రీలు వేసి రూ.5వేల నుంచి రూ.6వేలు మాత్రమే ఇస్తున్నారు. దీంతో రైతులు ఆ పరిసరాల్లోనే పొంచి వున్న వ్యాపారులకు సరుకు వదిలేయాల్సి వస్తోంది. గత ఏడాది ఇదే జరిగింది. అదేవిధంగా వేరుశనగ పంటకు కేంద్రం క్వింటానికి రూ.6,783 మద్దతు ధరగా ప్రకటించింది. అయితే.. ఈ ధరను ఇచ్చేందుకు మార్కెట్ యార్డుల్లో వ్యాపారులు ముందుకు రావడం లేదు. కనీసం కేంద్ర ప్రభుత్వమైనా నాఫెడ్, ఆయిల్‌ఫెడ్ సంస్థల ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేస్తుందేమోనని ఆశలు పెట్టుకున్నా గత సంవత్సరం నిరాశే వ్యక్తమైంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.3వేల కోట్ల నిధులను రైతుల నుంచి పంట ఉత్పత్తులను సేకరించేందుకు స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంది. గత సంవత్సరం నామ్‌కే వాస్తేగా మొక్కజొన్న, మినుములు, కందులను మాత్రమే రైతుల నుంచి సేకరించారు. మిగిలిన పంట ఉత్పత్తులను నిబంధనల పేరుతో కొనుగోలు చేయలేదు. కనీసం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 15 మార్కెట్ యార్డులకు రైతులు తెచ్చిన పంట ఉత్పత్తులను వ్యాపారులతో గిట్టుబాటు ధర అందించేందుకు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

అల్లూరి ధైర్య సాహసాలు ఆదర్శం

కలెక్టర్ పి.రంజిత్ బాషా



అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు(కలెక్టరేట్), జూలై 4: మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు ఒక పోరాట స్ఫూర్తి అని, ఆయన ధైర్య సాహసాలు యువతకు ఆదర్శమని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామా రాజు 126వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అన్నారు. ఆయన జరిపిన పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న విప్లవ వీరుడని కొనియాడారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డీఆర్వో మధుసూదన్‌రావు, జిల్లా గిరిజన సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రంగలక్ష్మీదేవి, డీపీవో నాగరాజు నాయుడు, కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎరుకల రాజు, తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయండి

కర్నూలు(కలెక్టరేట్), జూలై 4: జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయడంతోపాటు పరిహారం అందజేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో భూసేకరణ అంశంపై జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్-340సీ కింద నంద్యాల చెక్‌పోస్టు నుంచి గార్గేయపురం వరకు సఫా కళాశాల నుంచి గార్గేయపురం వరకు జరుగుతున్న బైపాస్ రోడ్డు పనులకు సంబంధించి 2 గ్రామాలకు త్వరితగతిన పరిహారం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మధుసూదన్‌రావు, కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి: ఆర్జేడీ

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 4: జిల్లాలో మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేసి పాఠశాల విద్యను బలోపేతం చేయాలని కడప ఆర్జేడీ రాఘవరెడ్డి అన్నారు. గురువారం కర్నూలు ఎస్ఎస్ఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారులతో ఆర్జేడీ రాఘవరెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కిట్లకు సంబంధించిన పుస్తకాలు, షూస్, బ్యాగ్స్, టై వంటి సామగ్రిని ఎప్పటికప్పుడు విద్యార్థులకు పంపిణీ చేయాలన్నారు. విద్యార్థులకు షూస్ సరిపోకపోతే మరో పాఠశాల పిల్లలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారం రోజుల్లో యూనిఫాం సరఫరా అవుతుందన్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హైస్కూల్‌లో సబ్జెక్టు టీచర్స్ కొరత ఉంటే నిబంధనలు లోబడి వర్క్ అడ్జెస్ట్‌మెంట్ కింద మిగులు ఉన్న పాఠశాల నుంచి సర్దుబాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కడప ఆర్జేడీ రాఘవరెడ్డి

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నీట్ పేపర్ల లీకేపై విద్యార్థి సంఘాల ఆందోళన



ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలు

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 4: విద్యాసంస్థల బంద్ గురువారం విజయవంతమైంది. ముందుగా విద్యార్థి సంఘాల నాయకులు బృందాలుగా విడిపోయి ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటినీ బంద్ చేయించారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ముందుగానే సెలవు ప్రకటించి బంద్‌కు మద్దతు తెలిపాయి. విద్యార్థి సంఘాల నాయకులు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ర్యాలీతో కలెక్టరేట్‌కు చేరుకుని నిరసన నిర్వహించారు. అనంతరం కలెక్టర్ పి.రంజిత్‌భాషాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాబీర్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు రమణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ అయిందని, విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేయడమే కేంద్ర ప్రభుత్వ పనిగా ఉందన్నారు. నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలన్నారు. నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఎన్‌టీయే సంస్థను రద్దు చేయాలన్నారు. నీట్ పేపర్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనలు చేస్తుంటే కేసులను ఎత్తివేయాలని, లేదంటే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి అమర్, శరత్, అశోక్, ఏఐడీఎస్‌వో తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ. 3.98 కోట్లు



మల్లన్న కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

శ్రీశైలం, జూలై 4: శ్రీశైల మహాక్షేత్రంలో మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్లకు భక్తులు సమర్పించిన కానుకలను గురువారం లెక్కించారు. లెక్కింపులో ఆలయ హుండీల ద్వారా రూ.3,98,34,583 నగదు రూపంలో రాబడిగా లభించింది. భక్తులు గత 28 రోజులలో సమర్పించిన కానుకలను లెక్కించారు. నగదుతో పాటు 148 గ్రాముల బంగారు, 6.260 కేజీల వెండి సమర్పించారు. అలాగే 835 యూఎస్ఏ డాలర్లు, 105 కెనడా డాలర్లు, 2 ఖత్తార్ రియాల్, 35 ఆస్ట్రేలియా డాలర్లు, 30 యూరోలు, 106 మలేసియా రింగిట్స్ మొదలైన విదేశీ కరెన్సీని భక్తులు సమర్పించారు. పటిష్టమైన భద్రతా, సీసీ కెమెరాలు, అధికారుల పర్యవేక్షణలో ఈ హుండీ ఆదాన్ని లెక్కించారు. కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, అన్ని విభాగాల అధిపతులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

గ్రీన్‌కోకు ఇసుక అనుమతులు ఎలా ఇచ్చారు?

- వైసీపీ నాయకుల కనుసన్నల్లో పని చేసిన కీలక అధికారులు
- టీడీపీ అధికారంలోకి రాగానే ఇసుక డంప్‌లు సీజ్ చేయించాం
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి



కర్నూలు(అర్బన్), జూలై 4: గోరుకల్లు నిర్మాణంలో గ్రీన్‌కో కంపెనీ నిర్మాణాలకు అవసరమైన ఇసుక కోసం మంత్రాలయం పరిధిలోని రీచ్‌ల్లో ఎలా అనుమతులు ఇచ్చారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.తిక్కారెడ్డి అధికారులను ప్రశ్నించారు. గురువారం సాయంత్రం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ నాయకుల కనుసన్నల్లో బదిలీపై వెళ్లిన అధికారులతో పాటు మైనింగ్, పోలీసు యంత్రాంగం పని చేసిందన్నారు. పోలీసుల పహారాలో ఇసుక తరలింపు చేపట్టడం సిగ్గుచేటన్నారు. గురువారం సాయంత్రం గుడికంబాలి గ్రామరైతులు లారీలను అడ్డుకుంటే పోలీసులు ఎందుకు జోక్యం చేసుకుంటున్నారో అర్థం కావడం లేదని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో అక్రమ డంప్‌లో నిల్వ ఉంచిన ఇసుకను సైతం సీజ్ చేయించామని, వాటిని కూడా ఖాళీ చేసేందుకు అధికారులు, వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు. నంద్యాల జిల్లాలోని గోరుకల్లు రిజర్వాయర్‌కు అవసరమైన ఇసుక కోసం పాణ్యం, నందికొట్కూరు, కోడుమూరు, సి.బెళగల్ రీచ్‌లను వదలి జిల్లా సరిహద్దు సమీపంలోని మంత్రాలయం రీచ్‌ల్లో అనుమతులు ఇవ్వడం అనుమానాలకు దారి తీస్తోందన్నారు. 250 కిలోమీటర్ల పరిధిలో అనుమతులు ఇచ్చి, ఇసుక అక్రమ తరలింపులో కీలకంగా వ్యవహరించిన అధికారులపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇసుక పాలసీ విధానంపై నిర్ణయం తీసుకునే వరకు ఇసుక తరలింపును కలెక్టర్ నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మంత్రాలయం, పంచలింగాల, చింతకుంట చెక్ పోస్టుల్లో కర్ణాటక మద్యం, నిషేధిత గుట్కా రాష్ట్రంలోకి వస్తోందని, వాటిపై సెబ్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమంగా జిల్లాలోకి తరలివస్తున్న మద్యంపై నిఘా పర్యవేక్షణను ముమ్మరం చేయాలన్నారు.

ఇకపై ఇసుక ఉచితం..!


ఈర్లదిన్నె రీచ్ వద్ద నది ఒడ్డున నిల్వ చేసిన ఇసుక (ఫైల్)

- వైసీపీ హయాంలో టిప్పరు రూ.25 వేల పైమాటే
- ఉచిత ఇసుక హామీ దిశగా చంద్రబాబు ప్రభుత్వం
- విధి విధానాలు రూపొందిస్తున్న మైనింగ్ యంత్రాంగం
- స్థానిక సంస్థలకు చెల్లించే రాయల్టీ, డీఎంఎఫ్, మెరిట్ చార్జీలు మాత్రమే వసూలు
- 8 నుంచి 'ఉచిత ఇసుక పాలసీ' అమలుకు కసరత్తు

కర్నూలు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): గత జగన్ ప్రభుత్వంలో ఇసుక బంగారంగా మారింది. భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కరువై ఆర్థికంగా చితికిపోయారు. నిర్మాణ రంగం కుదేలైంది. ధనాపేక్షతో వైసీపీ నాయకులు కొందరు ఇసుకపై పెత్తనం చెలాయించి రూ.కోట్లు దోచేశారు. ఇసుక దక్కక సామాన్య ప్రజల సొంతింటి కల కలగానే మిగిలింది. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం రాగానే ఉచితంగా ఇసుక ఇస్తామని ఎన్నికల్లో చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇదే అంశాన్ని మనిఫెస్టోలో కూడా పొందుపరిచారు. ఎన్నికల హామీ అమలులో భాగంగా ఉచిత ఇసుక పాలసీ అమలుకు చంద్రబాబు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విధివిధానాలపై మైనింగ్ యంత్రాంగం కసరత్తు చేస్తుంది. వైసీపీ ప్రభుత్వంలో ఇసుక టన్ను రేటు రూ.475 నిర్ణయించినా.. అనధికారికంగా రూ.వేలల్లో వసులు చేశారు. టిప్పరు ఇసుక రూ.25-30 వేల వరకు విక్రయించారు. తాజాగా రాయల్టీ, డీఎంఎఫ్, మెరిట్ చార్జీలు టన్నుకు రూ.89 మాత్రమే వసులు చేస్తుంది. ఆ మొత్తం స్థానిక సంస్థలకు వెళ్తుంది. ప్రభుత్వ ఖాజానాకు ఒక్కపైసా కూడా చేరదు. అంటే పూర్తిగా ఇసుక ఉచితంగా దక్కనుంది. ఈ పాలసీ ఈ నెల 8 నుంచి అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

జిల్లాలో తుంగభద్ర నదిలో మాత్రమే ఇసుక రీచ్‌లను గుర్తించారు. కౌతాళం మండలం నదిచాగి వద్ద 9.8 హెక్టార్లు, గుడికంబాళి గ్రామం వద్ద 10 హెక్టార్లు, మరళి గ్రామం వద్ద 5 హెక్టార్ల ఇసుక ఓపన్ రీచ్‌లు గుర్తించారు. సుంకేసుల జలాశయం ఎగువన సి.బెళగల్ మండలం పరిధిలో కొత్తకోట, కె.సింగవరం, పల్లెదొడ్డి, ముడుమాల, ఈర్లదిన్నె గ్రామాల వద్ద మరో నాలుగు డిసిల్టేషన్ రీచులు (నీటిలో బోటు ద్వారా ఇసుక తవ్వకాలు) గనులు, భూగర్భవనరుల శాఖ (మైనింగ్) అధికారులు గుర్తించారు. రాష్ట్ర విభన తరువాత కొలుదీరిన టీడీపీ ప్రభుత్వం అప్పట్లో ఉచిత ఇసుక పాలసీ అమలు చేసింది. ప్రజలు ఏనాడు ఇసుక కోసం ఇబ్బందులు పడలేదు. అయితే 2019లో వచ్చిన జగన్ ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ అంటూ ఇసుకకు రేటు కట్టి.. ఇసుక తవ్వకాలు, రవాణా కాంట్రాక్టును రాష్ట్ర వ్యాప్తంగా జేపీ పవర్ సంస్థకు, ఆ తరువాత ప్రతిమ సంస్థకు ఇచ్చారు. ప్రభుత్వం టన్ను ఇసుక ధర రూ.475 నిర్ణయిస్తే... అనుమతుల మసుగులో కొందరు వైసీపీ నాయకులు కృత్రిక కొరత సృష్టించారు. ఫలితంగా టిప్పరు ఇసుక రూ.25-30 వేలకు పైగా విక్రయించి రూ.కోట్లు కొల్లగొట్టారు. లీజు గడువు ముగిసినా, పర్యావరణ అనుమతులు లేకపోయినా అధికారం మాటున తుంగభద్ర నదిని ఇష్టారాజ్యంగా తోడేశారు. జూన్ 12న సీఎం చంద్రబాబు సారథ్యంలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక పాలసీ అమలుకు కసరత్తు చేస్తున్నారు. ఇక ఉచితంగా ఇసుక లభిస్తుండడంతో భవన నిర్మాణ కార్మికులు, సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



రూ.కోట్లలో ఇసుకాసురుల దోపిడీ

వైసీపీ ప్రభుత్వంలో ఇసుక రూపంలో అప్పటి అధికార పార్టీ నాయకులు రూ.కోట్లు దోచుకున్నారు. జగన్ ప్రభుత్వం రాగానే ఇసుకపై కన్నేశారు. ఓపన్ రీచ్‌ల్లో టన్ను రూ.475, డిసిల్టేషన్ రీచ్‌లో రూ.625లుగా నిర్ణయించారు. తవ్వకాలు, రవాణా కాంట్రాక్టును ప్రైవేటు సంస్థకు అప్పగించారు. ఇసుక రీచ్‌లో పెత్తనం అంతాకూడా స్థానిక వైసీపీ నాయకులదే సాగేది. సి.బెళగల్ మండలం కె.సింగవరం, పల్లెదొడ్డి, ముడుమాల, ఈర్లదిన్నె డిసిల్టింగ్ రీచ్‌ల నుంచి తీసుకొచ్చిన 24 టన్నుల ఇసుక టిప్పర్ కర్నూలు నగరంలో రూ.25 వేల నుంచి రూ.30 వేలకు పైగా విక్రయించారు. వర్షాకాలంలో బ్లాక్ మార్కెట్లో ఇష్టారాజ్యంగా అమ్మకాలు చేశారు. రవాణా ఖర్చు రూ.6-7 వేలు అవుతుంది. అంటే టన్ను రూ.750 నుంచి రూ.వెయ్యికి పైగానే విక్రయించి ఇసుక రూపంలో దోపిడీ చేశారు. హంద్రీ, వేదవతి నదుల్లో ఇసుక రీచ్‌లకు అనుమతులు లేకపోవడంతో.. అక్కడా ఒక్క పైసా కూడా ప్రభుత్వానికి చెల్లించకుండానే అధికారం మాటున ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేసి నదులు, వంకలు, వాగులు కొల్లగొట్టారు. మైనింగ్ అధికారుల లెక్కల ప్రకారమే రోజుకు 3 వేల టన్నులు ఇసుక రవాణా చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారమే నెలకు రూ.4.50 కోట్లు చొప్పున ఏడాదికి రూ.48-50 కోట్లు, గత ఐదేళ్లలో రూ.250 కోట్లు వరకు ప్రభుత్వ ఖజానాకు చేరింది. అనధికారింగా గత వైసీపీ ప్రభుత్వ పెద్దలు, అధికార పార్టీ నాయకుల జేబుల్లో అంతేస్థాయిలో చేరి ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

నాగులదిన్నె రీచ్‌ను ఆమోదించని ఎస్ఈఐఏఏ

కౌతాళం మండలం నదిచాగి, గుడికంబాలి, మరళి ఇసుక రీచ్‌లకు పర్యావరణ అనుమతులు (ఈసీ) ఇన్సూ టర్మ్ ఆఫ్ రెఫరెన్స్ (టీఓఆర్) వచ్చింది. ప్రజా అభిప్రాయ సేకరణ పూర్తి చేస్తే ఇసుక తవ్వకాలు చేపట్టేందుకు ఎలాంటి అడ్డంకులు ఉండవు. నందవరం మండలం నాగులదిన్నె వద్ద తుంగభద్ర నదిలో 5 హెక్టార్లలో ఇసుక రీచ్‌ను గుర్తించారు. అయితే ఆ రీచ్‌కు అతిసమీపంలో తాగునీటి పథకాలు ఉండడం వల్ల భవిషత్తులో సమీప గ్రామాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు తలెత్తరాదని స్టేట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (ఎస్ఈఐఏఏ) ఈ రీచ్‌కు ఆమోదం తెలపలేదు. ఇక్కడ ఇసుక తవ్వకాలు చేస్తే ఎస్ఈఐఏఏ నిబంధనలు అతిక్రమించినట్లే అవుతుంది.



విధివిధానలు రూపొందిస్తున్నారు

సీఎం చంద్రబాబు ఉచిత ఇసుక పాలసీని ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు విధివిధానాలు రూపొందిస్తున్నాం. రాయల్టీ, డీఎంఎఫ్, మెరిట్ సెస్సు మాత్రం టన్నుకు రూ.89 వసులు చేసే అవకాశం ఉంది. ఈ డబ్బు కూడా ప్రభుత్వానికి వెళ్లదు. స్థానిక పంచాయతీలు, మున్సిపాలిటీలకు చేరుతుంది. రవాణా, లోడింగ్ చార్జీలు వినియోగదారులే భరించాల్సి ఉంటుంది. 8వ తేది నుంచి పక్కాగా అమలు చేసే అవకాశం ఉంది.

- రాజశేఖర్, డీడీ, మైనింగ్ శాఖ, కర్నూలు


సి.బెళగల్ మండలం కె.సింగవరంలో ఇసుక రీచ్

కార్మికుల్లో హర్షాతిరేకాలు

గత వైసీపీ ప్రభుత్వంలో సాగిన ఇసుక దోపిడికి కళ్లెం వేయడంతో పాటు ప్రజలకు ఉచితంగా ఇవ్వాలనే లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ అమలుకు కసరత్తు చేస్తోంది. ఈ నెల 8వ తేదీ నుంచి అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ విధానం అమలులోకి వస్తే కేవలం రాయల్టీ, జిల్లా మినరల్ ఫండ్ (డీఎంఎఫ్), మెరిట్ చార్జీలు మాత్రం టన్నుకు రూ.89 వసులు చేస్తారు. ఈ డబ్బు కూడా ప్రభుత్వ ఖజానాకు చేరదు. స్థానిక సంస్థల అభివృద్ధి, ఆర్థిక బలోపేతం కోసం పంచాయతీలు, మున్సిపాలిటీల ఖాతాలకు జమ చేస్తారు. లోడింగ్, రవాణా చార్జీలు ప్రభుత్వమే భరించాలి. ఈ లెక్కన ఓపన్ రీచ్‌ల్లో లోడింగ్ నిర్వహణ చార్జీలతో కలిపి టన్నుకు రూ.155 చెల్లించాల్సి వస్తుంది. అంటే.. టన్నుకు రూ.320 ప్రకారం 24 టన్నుల టిప్పరుకు రూ.7,700 వరకు ఆదా అవుతుంది. అదే డిసిల్టింగ్ రీచ్‌ల్లో రాయల్టీ, డీఎంఎఫ్ చార్జీలు, లోడింగ్, రీచ్ మెయింటెన్స్ కలిపి టన్ను రూ.315-325 పడుతుంది. ఈ లెక్కన రవాణాతో 24 టన్నుల టిప్పరు కర్నూలు నగరానికి చేరిస్తే రూ.14-15 వేలకు మించదు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దోపిడితో పోలిస్తే.. ఒక టిప్పరుపై రూ.15 వేలకు పైగా వరకు ఇసుక వినియోగదారులు, బిల్డర్లకు మిగులుబాటు అవుతుందని అంచనా.

పేద, మధ్య తరగతి ప్రజలు 1,250 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు కట్టుకుకోవాలంటే 20-25 టిప్పర్లు ఇసుక అవసరం ఉంటుందని ఓ బిల్డర్ తెలిపాడు. ఈ ప్రకారం చంద్రబాబు తీసుకొచ్చే ఉచిత ఇసుక పాలసీ విధానం వల్ల రూ.3 నుంచి 4 లక్షల వరకు నిర్మాణ ఖర్చు ఆదా అవుతుందని అంటున్నారు. అదే క్రమంలో నిర్మాణ రంగం బలోపేతం అవడంతో భవన నిర్మాణ కార్మికులు కూడా చేతి నిండా ఉపాధి లభిస్తుంది.

హైవేలకు నిధులు కేటాయించండి

కేంద్రమంత్రులను కోరిన బీసీ జనార్దన్ రెడ్డి


కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీతో భేటీ అయిన చంద్రబాబు, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తదితరులు

బనగానపల్లె, జూలై 4 : ఆంధ్రప్రదేశ్‌లో అధ్వానంగా ఉన్న రహదారులకు, పెండింగ్‌లో ఉన్న హైవే రోడ్లకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీని కోరారు. ఢిల్లీలో సీఎం చంద్రబాబునాయుడు వెంట బీసీ జనార్దన్‌రెడ్డి నితిన్‌గడ్కరీతో జరిగిన చర్చల్లో గురువారం పాల్గొన్నారు. ఏపీ రోడ్ల దుస్థితి గురించి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నిధుల విడుదలకు సహకరించాలని వారు కోరారు. సీఎం వెంట ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ తదితర అధికారులు ఉన్నారు.

కలెక్టర్‌కు దూదేకుల సంఘం శుభాకాంక్షలు



కర్నూలు(కలెక్టరేట్), జూలై 4: కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ పి.రంజిత్‌బాషాకు దూదేకుల సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని దూదేకుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు బాబన్, కర్నూలు జిల్లా దూదేకుల సంఘం అధ్యక్షుడు, రిటైర్డ్ డీఎస్పీ మహబూబ్ బాషా, రాష్ట్ర కోశాధికారి దస్తగిరి, సిద్దయ్య, సాయిబాబా, మస్తాన్, షేక్షావలి, హుశేనప్ప, ఆదామ్, టిప్పు సుల్తాన్ పాల్గొన్నారు.

జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు

నంద్యాల (నూనెపల్లె), జూలై 4: కేంద్ర ప్రభుత్వం జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని ఐసీడీఎస్ పీవో నిర్మల గురువారం తెలిపారు. జిల్లాలోని వివిధ రంగాలలో ప్రతిభావంతులైన 5 నుంచి 18 ఏళ్లలోపు వయస్సు ఉన్న బాల బాలికల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని చెప్పారు. జూలై నెల 31వ తేదీ లోపు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కేంద్ర కమిటీతో ఎంపికైన బాల బాలికలకు రాష్ట్రపతి చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేస్తారని తెలిపారు.

మదనపల్లిలో రైతు సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు

కర్నూలు(న్యూసిటీ), జూలై 4: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్వర్యంలో ఈ నెల 29, 30, 31 తేదీలలో అన్నమయ్య జిల్లా మదనపల్లిలో రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని పరిరక్షించి దేశాన్ని కాపాడాలనే ఉద్దేశంతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ తరగతులలో నష్ణాతులైన వ్యవసాయ అధికారులు, నిపుణులు, శాథస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు. జిల్లా నుంచి ఎంపికైన కార్యకర్తలు శిక్షణ తరగతులలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పనులను సకాలంలో పూర్తి చేయండి

జిల్లా హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి

కర్నూలు(రాజ్‌విహార్ సర్కిల్), జూలై 4: జిల్లా వ్యాప్తంగా పలు పథకాల కింద అపరిష్కృతంగా ఉన్న గృహాలను సకాలంలో పూర్తయ్యేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధలింగమూర్తి అన్నారు. గురువారం ఆయన ఆన్‌లైన్ సమావేశం ద్వారా జిల్లాలోని బాధ్యులైన ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ఇందులో భాగంగా గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రాధాన్యత క్రమంలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ప్రస్తుతం 17,964 ఇళ్లు పలు దశల్లో నిలిచిపోయి ఉన్నాయని, తొలి దశలో 8656 ఇళ్లను పూర్తి చేసేందుకు 100 రోజుల ప్రణాళికను రూపొందించాలన్నారు. మిగతా వాటిని మార్చిలోపు పూర్తయ్యేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని తెలిపారు. పనుల పురోగతిపై నిత్యం పరిశీలన, పర్యవేక్షణ ఉంటుందని, అలసత్వం వహిస్తే బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సిద్ధలింగమూర్తి హెచ్చరించారు.

కర్నూలు ట్రాన్స్‌కో ఎస్ఈలకు బదిలీలు

కల్లూరు, జులై 4: కర్నూలు జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈలను బదిలీ చేస్తూ కార్పొరేట్ కార్యాలయం బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. విద్యుత్‌శాఖ ట్రాన్స్‌కోలో విధులు నిర్వహిస్తున్న కర్నూలు ఓ అండ్ ఎం ఎస్ఈ జి.బాబు రాజేంద్రను కర్నూలు ప్రాజెక్ట్ ఎస్ఈగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అదే విధంగా కర్నూలు ప్రాజెక్ట్ ఎస్ఈగా విధులు నిర్వహిస్తున్న కేవీ రామకృష్ణను విజయవాడ 400 కేవీ ఎస్ఈగా బదిలీ చేస్తూ కార్పొరేట్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కడప ఓ అండ్ ఎం ఎస్ఈ కె.మధుసూదన్‌రావును కర్నూలు ట్రాన్స్‌కో ఓ అండ్ ఎం ఎస్ఈగా బదిలీ చేశారు.

ఉర్దూ వర్సిటీలో డిగ్రీ ప్రవేశాలకు ధరఖాస్తులు

కర్నూలు(అర్బన్), జూలై 4: జిల్లా కేంద్రంలోని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో 2024-25 విద్యా సంవత్సరానికి నాలుగేళ్ల హనర్స్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీని వాసులు తెలిపారు. ఓఎండీసీ పోర్టల్ ద్వారా యూనివర్సిటీలో బీఏ. ఎకా నామి క్స్, బికామ్ కంప్యూటర్ అప్లికేషన్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో విద్యా ర్థులు చేరవచ్చని పెర్కొన్నారు. ఈనెల 11 నుంచి 15 తేదీలోగా విద్యార్థులు తమ వెబ్ ఆప్షన్స్‌లో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటిని ఎంపిక చేసుకో వాలన్నారు. ఈనెల 19న విద్యార్థులకు సీట్ల కేటాయింపు, 20నుంచి 22 వరకు విద్యార్థులు యూనివర్సిటీలో రిపోర్ట్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 79934 22489, 94904 94532 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

బైక్‌పై నుంచి పడి మహిళ మృతి

ఆస్పరి, జూలై 4: బైక్‌పై నుంచి పడి గురువారం ఓ మహి ళ మృతి చెందింది. కర్నూలులో నివాసం ఉంటున్న గౌసియా, ఏఆర్ బాబా దంపతులతోపాటు ఇద్దరు కుమారులు అబ్దుల్ రసూల్, అబ్దుల్ రహమాన్‌తో కలిసి హొళగుంద మండలంలోని ఎల్లార్తి దర్గాకు 2వ తేదీన వెళ్లారు. మొక్కు తీర్చుకొని వస్తుం డగా గురువారం మండలంలోని చిన్న హొత్తూర్ గ్రామ సమీ పంలో ద్విచక్ర వాహనంపై నుంచి గౌసియా (27) స్పృహ తప్పి కింద పడింది. తీవ్ర గాయాలు కావడంతో భర్త ఏఆర్ బాబా ఆలూరు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటి కే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ హను మంతప్ప తెలిపారు.

మోటార్ సైకిల్ ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

పాణ్యం, జూలై 4: స్థానిక జాతీయ రహదారిపై రైస్ మిల్లు సమీపంలో గురువారం మోటారు సైకిల్ ఢీకొని ఆటోడ్రైవర్ మృతి చెందాడు. పాణ్యం ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల మేరకు.. కర్నూలు జిల్లా కల్లూరు మండలం, ముజఫర్ నగర్‌కు చెందిన కోనంగి శ్రీరాములు (49) ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకొని మహానందికి బయలుదేరాడు. పాణ్యం సమీపంలోని రంగయ్య రైసు మిల్లు సమీపంలో ఆటో ఆపి మూత్ర విసర్జనకు జాతీయ రహదారి దాటుతుండగా సుగాలిమెట్ట వైపు నుంచి వేగంగా మోటారు సైకిల్‌పై వెళ్తున్న రమేష్‌నాయక్ ఢీకొన్నాడు. శ్రీరాములుకు తీవ్ర గాయాలు కావడంతో పాణ్యం సీహెచ్‌సీకి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య కళావతి, కుమా రుడు, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

బేతంచెర్ల, జూలై 4: పట్టణంలోని కొత్తపేటలో నివాస ముంటున్న కొమ్ము రమాదేవి (30) అనే మహిళ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిందని హెడ్ కానిస్టేబుల్ షేక్షావలి తెలిపారు. కొమ్ము రమాదేవి అనారోగ్యంతో బుధవారం సాయంత్రం విషద్రావణం తాగింది. కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఒక కూతురు సంతానం ఉన్నారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

అన్నపై తమ్ముడు దాడి - కేసు నమోదు

అవుకు, జూలై 4 : అవుకు పట్టణం కుమ్మరిదిడ్డి వీధికి చెందిన రవికృష్ణ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్‌బాబు గురువారం తెలిపారు. రంగనాథ్, రవికృష్ణలు స్వయాన అన్నదమ్ములు. రవికృష్ణను మద్యం సేవించటం మానివేసి, చెడు సావాసాలకు దూరంగా ఉండాలని అన్న రంగనాథ్ మందలించాడు. దీంతో రవికృష్ణ మద్యం సేవించి పగిలిపోయిన మద్యం సీసాతో రంగనాథ్‌పై దాడి చేయగా గాయాల పాలయ్యాడు. తల్లి మహాలక్ష్మి ఫిర్యాదు మేరకు రవికృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

గుండెపోటుతో భక్తుడి మృతి

ఆళ్లగడ్డ, జూలై 4: బెంగుళూరుకు చెందిన భక్తుడు సురేష్‌కుమార్(46) అహోబిలం లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి గురువారం వచ్చి గుండెపోటుతో మరణించారు. భక్తుడు ఎగువ అహోబిలంలోని ఉగ్రస్తంభం వద్ద మెట్లు ఎక్కుతుండగా అయాసంతో కుప్పకూలిపోయారు. తోటి భక్తులు దేవాలయ సిబ్బందికి సమాచారం అందించి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



రియల్ఎస్టేట్

ఎర్ర చందనం ఫామ్‌ల్యాండ్ 11 సెంట్లు మొక్కలు 50 రేటు 4.25 లక్షలు రిటన్ 1 కోటి+ల్యాండ్ 12 సం॥లలో, 22 సెంట్లు 100 మొక్కలు 7.95 లక్షలు 2 కోట్లు+ ల్యాండ్ 12 సం॥లలో, 0.5 ఎకరాలు 210 మొక్కలు గల 15 లక్షలు రిటన్స్ 4 కోట్లు + ల్యాండ్ 12 సం॥లలో సంప్రదించవలసిన సెల్: 81427 87300, కర్నూలు.
AJL-186422

REAL ESTATE

Sri Laxmi Ganapathi Real Estate Kurnool బళ్ళారి చౌరస్తా దగ్గర అపార్ట్‌మెంట్స్ నందు 3BHK luxury Flots మరియు చెన్నమ్మ సర్కిల్ దగ్గరలో ఓపెన్ ప్లాట్స్ తక్కువ ధరకు కలవు. సంప్ర. సెల్: 9182821014.
AJL-186395

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA-189272

ఆంధ్రజ్యోతి
క్లాసిఫైడ్స్ ప్రతిరోజు
చిన్న ప్రకటన పెద్ద స్పందన
Contact: 99854 11369

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి



రాహుల్ దిష్టి బొమ్మలను దహనం చేస్తారా..?

● బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులను అరెస్టు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కర్నూలు(అర్బన్), జూలై 4: రాహుల్ దిష్టి బొమ్మలను దహనం చేస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాబు రావు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్లమెంట్‌లో ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడిన మాటను వక్రీకరించడం సబబు కాదని మండిపడ్డారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులను రెచ్చగొట్టి దిష్టిబొమ్మలు దహనం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, అనంతరత్నం మాదిగ, బీ బ్రతుకన్న, ఎస్ ప్రమీల, ఈ లాజరస్ పాల్గొన్నారు.

రాహుల్ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి

● బీజేవైఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 4: పార్లమెంటు సమావేశాల్లో కాంగ్రెస్ కూటమి నాయకుడు రాహుల్‌గాంధీ హిందువుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకుంటూ క్షమాపణ చెప్పాలని, లేదంటే హిందూ సమాజం క్షమించదని జిల్లా బీజేవైఎం జిల్లా శాఖ హెచ్చరించింది. బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సందడి సుధాకర్, బీజేవైఎం నాయకులు శేషారాం చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు టి.శ్రీనివాసులు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాలతి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, శ్రీరాములు యాదవ్, బీజేవైఎం కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్, అఖిల్, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనాలకు ప్రత్యేక వాటర్ సర్వీసింగ్ కేంద్రం

కర్నూలు(న్యూసిటీ), జూలై 4: నగర పాలక సంస్థకు సంబంధించిన వాహనాలకు ప్రత్యేకంగా సర్వీసింగ్ కేంద్రం ఏర్పాటు చేయడానికి కమిషనర్ ఎ.భార్గవతేజ చర్యలు చేపట్టారు. గురువారం సుంకేసుల రోడ్డులోని పాత పంప్‌హౌస్‌ను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. అక్కడ వాటర్ సర్వీసింగ్‌కు రెండుపాయింట్లు ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అడిషనల్ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, ఏఈ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రిటైర్డ్ ఏఈ రాచయ్య తదితరులు ఉన్నారు.

ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందాలి

● 8వ వార్డు టీడీపీ కార్పొరేటర్ కే పరమేష్

కర్నూలు(న్యూసిటీ), జూలై 4: ఎన్‌డీయూ కూటమి ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని 8వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ కురువ పరమేష్ అన్నారు. గురువారం వార్డు పరిధిలో 20,21 సచివాలయ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ చార్జిలతో సమావేశం నిర్వహించారు. పరమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అదే విధంగా ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ కృషితో నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

కర్నూలు(న్యూసిటీ), జూలై 4: దేశవ్యాప్తంగా సీఐటీయూ ఇచ్చిన కార్మికుల డిమాండ్ డే పిలుపులో భాగంగా 10న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్.రాధాక్రిష్ణ పిలుపునిచ్చారు. గురువారం కార్మిక కర్షక భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం,రాష్ట్రంలో నూతన ప్రభుత్వాలు కొలువుదీరాయన్నారు. రాష్ట్రంలో కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా పని చేయడంతో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం చేపడుతున్న దర్నాకు పాల్గొనాలని అన్నారు. సమావేశంలో నగర అధ్యక్షుడు ఆర్.నరసింహులు, శ్రామిక మహిళా కన్వీనర్ పి.నిర్మల, నగర కార్యదర్శి సీహెచ్.సాయిబాబ పాల్గొన్నారు.

ఉచిత ఇసుక పాలసీ అభినందనీయం

కర్నూలు(న్యూసిటీ), జూలై 4: ఎన్‌డీయూ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారమే ఉచిత ఇసుక పాలసీ అమలు చేయడము అభినందనీయమని ఏపీ భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి డీసీ.రహిమాన్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ అన్నారు. గురువారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని రద్దు చేసి బడా పెట్టుబడి కంపెనీలకు ధారాదత్తం చేసిందన్నారు.దీంతో వేల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డునపడ్డారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ ప్రవేశపెట్టి కార్మికులకు ఉపాధి కల్పించడం అభినందనీమన్నారు. సమావేశంలో డిప్యూటీ సెక్రటరీ టి.రామాంజనేయులు, నగరకార్యదర్శి డి.నల్లన్న, రేణుక, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పింగలి వెంకటయ్య వర్ధంతి

ఓర్వకల్లు, జూలై 4: మండలంలోని నన్నూరు శాఖ గ్రంథాలయంలో గురువారం స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 61వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నన్నూరు శాఖ గ్రంథాలయ అధికారిణి కౌసల్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

సి. బెళగల్, జూలై 4: పరిసరాల పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఈవోఆర్డీ సందీప్ గురువారం పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. ఈవోఆర్డీ సందీప్ బురాన్‌దొడ్డి, బ్యాథోలి గ్రామాలలోని పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఆయా గ్రామాలలోని తాగునీటి ట్యాంక్‌లు, మురుగుకాలువల పిచికారి చేయించారు.

దుకాణాదారులు బకాయిలు చెల్లించాలి

కర్నూలు(న్యూసిటీ), జూలై 4: మున్సిపల్ దుకాణాదారులు బకాయిలు వెంటనే చెల్లించాలని నగర పాలక కమిషనర్ ఏ.భార్గవ్‌తేజ తెలిపారు. గురువారం నగర పాలక రెవెన్యూ అధికారులతో స్పెషల్ డ్రైవ్ చేపట్టామని, ఒక్కరోజే 28 షాపుల నుంచి రూ.26,55,000ల బకాయిలు రాబట్టడం జరిగిందని కమిషనర్ తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని, దుకాణాదారులు బకాయిలు చెల్లించడం ఆలస్యమయ్యే కొద్ది జరిమానా పెరుగుతూనే ఉంటుందన్నారు. బకాయిలు చెల్లించడం విఫలమైతే షాపులు సీజ్ చేసి కోర్టు ద్వారా జరిమానాతో సహా వసూలు చేయడం జరుగుతుందన్నారు.

అల్లూరి పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

● నగర పాలక సంస్థ కమిషనర్ ఎ.భార్గవతేజ

కర్నూలు(న్యూసిటీ), జూలై 4: దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజుపోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని నగర పాలక సంస్థ కమిషనర్ ఏ.భార్గవతేజ అన్నారు. గురువారం కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ స్వయంపాలన కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యాధికారి విశ్వేశ్వరరెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఐ జునైద్, సూపరింటెండెంట్లు మంజూర్‌భాష, ప్రసాద్‌గౌడు, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు(ఎడ్యుకేషన్): స్థానిక బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్న కుమార్, అధ్యాపకులు, సిబ్బంది అల్లూరి సీతారామారాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● జిల్లా పరిషత్ మిని సమావేశభవనంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ బి.వెంకటసుబ్బారెడ్డి, పరిపాలన అధికారులు బసవశేఖర్, సి.మురళీమోహన్ రెడ్డి, సరస్వతి, జితేంద్ర,సి.రాంగోపాల్, పుల్లయ్య, గాయత్రి, సౌభాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) అధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కే.శ్రీనివాసులు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణిలు సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సురేంద్ర యాదవ్, ఖాసిం, రాజశేఖర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు: స్థానిక రాగూర్ స్కూల్ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఛైర్మన్ క్రిష్టయ్య అల్లూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మురళీకృష్ణ, మహేంద్ర, మునీంద్రా, అజయ్, ఉమర్, పద్మా, శిరీష తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు(కల్చరల్): విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జీవితం ఆదర్శమని టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య కొనియాడారు. గురువారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ తొగడ సురేష్‌బాబు అల్లూరి జీవితంపై రచించిన 'విప్లవ జ్యోతి' పుస్తక ఆవిష్కరణ సభ నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన పత్తి ఓబులయ్య మాట్లాడుతూ బ్రిటీషు వారిపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన అల్లూరి మన్యం ప్రాంతంలో గిరిజనుల జీవితాల్లో వెలుగు తీసుకురావడానికి ఎంతో పాటుపడ్డారని చెప్పారు. ఈ సభలో నవ్యాంధ్ర రచయితుల సంఘం జిల్లా కార్యదర్శి డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి, విశ్రాంత ఆకాశవాణి వ్యాఖ్యాత డాక్టర్ వి.పోతన పుస్తకాన్ని సమీక్షించారు. తెలుగు భాషా వికాస ఉద్యమం సంస్థ రాష్ట్ర కార్యదర్శి జేఎస్ఆర్‌కే శర్మ, మహ్మద్ మియా, రచయిత డాక్టర్ తొగడ సురేష్‌బాబు పుస్తకంపై ప్రసంగించారు.



అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ ఎ.భార్గవతేజ, అధికారులు



అల్లూరి చిత్ర పటానికి పూల మాలలు వేస్తున్న స్కూల్ ఛైర్మన్ క్రిష్టయ్య



అల్లూరి సీతారామరాజుపై రాసిన 'విప్లవజ్యోతి' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పత్తి ఓబులయ్య, సాహితీవేత్తలు

అనంతరం పుస్తక రచయిత డాక్టర్ తొగట సురేష్‌బాబును సాహితీవేత్తలు ఘనంగా సత్కరించారు.

కర్నూలు(స్పోర్ట్స్): అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని యువజన సర్వీసుల శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో ఫస్ట్ స్టెప్ కంప్యూటర్ శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో సెట్కూరు సీఈవో పీవీ రమణ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి స్వామి వివేకానంద, పింగళి వెంకయ్య వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిటైర్డు సెట్కూరు మేనేజర్, జి.సత్యనారాయణ జిల్లా యువజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ రాజేశ్వరి, ఫస్ట్ స్టెప్ కంప్యూటర్ శిక్షణా సంస్థ డైరెక్టర్ రాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

● అలాగే జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి.భూపతి రావు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు (కలెక్టరేట్), జూలై 4: జిల్లాలో అతిసార, డెంగీ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబల కుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వైద్య ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఒక్క గర్భిణిని రిజిస్ట్రేషన్ చేసి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యసేవలందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా.ప్రవీణ్ కుమార్, డీసీహెచ్ఎస్ డా.మాధవి, జిల్లా లెప్రసీ ప్రాజెక్టు ఆఫీసర్ డా.భాస్కర్, జిల్లా మేరియా అధికారి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

● కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్



పీడీయాట్రిక్ హెచ్‌వోడీతో పిల్లల కేసులపై మాట్లాడుతున్న సూపరింటెండెంట్

కర్నూలు(హాస్పిటల్), జూలై 4: వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో చిన్న పిల్లలకు వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పీడీయాట్రిక్ హెచ్‌వోడీ డా.విజయానందబాబును కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.సి.ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన ఆసుపత్రిలో రౌండ్స్ నిర్వహించారు. సూపర్ స్పెషాలిటీ విభాగంలోని వార్డులను పరిశీలించి అక్కడ డ్రైనేజీ సమస్యల గురించి ఆరా తీశారు. ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీర్లతో మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఈఈని ఆదేశించారు. ఫిజియోథెరపి విభాగాన్ని పరిశీలించి ప్రతి రోజు ఎంత మంది రోగులు వస్తున్నారని చికిత్స గురించి ఆరా తీశారు. మెడికల్ వార్డులోని పాత స్క్రాప్, ట్యూబ్‌లైట్స్ మరమ్మతులు పనులను పూర్తి చేయాలని ఎలక్ట్రికల్ సిబ్బందిని ఆదేశించారు. చిన్న పిల్లల విభాగపు హెచ్‌వోడీ డా.విజయానందబాబుతో కేసుల గురించి వాటి పరిస్థితిపై చర్చించారు. క్యాన్సర్ వార్డును సందర్శించి అక్కడనున్న వైద్య పరికరాలను డిస్పోజ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సీఎస్ఆర్ఎంవో వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో హేమనళిని, ఏఆర్ఎంవో వెంకటరమణ, ఆసుపత్రి ఏడీ రమేష్‌బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కల్లూరు, జులై 4: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కల్లూరు మండలం ఇన్‌చార్జ్ ఎంపిడీఓ చంద్రశేఖర్‌రెడ్డి పంచాయితీ కార్యదర్శులు, సిబ్బందికి సూచించారు. గురువారం ఎంపిడీఓ కార్యాలయంలో ఈఓ ఆర్డీ రవికిషోర్‌తో కలిసి ఆయన పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై సమీక్షించారు. గ్రామాల్లో త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీలు శుభ్రంగా ఉంచాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. త్రాగునీటి ట్యాంకులను శుభ్రపరచాలని, క్లోరినేషన్ చేసిన త్రాగునీరు ప్రజలకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

మంచి అలవాట్లతోనే క్యాన్సర్‌ను నివారించవచ్చు

కర్నూలు(హాస్పిటల్), జూలై 4: మంచి అలవాట్లతోనే క్యాన్సర్ వ్యాధి రాకుండా నివారించవచ్చని డీఎంహెచ్‌వో డా.వై.ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం కర్నూలు ప్రభుత్వ మెడికల్ కాలేజీలోని లెక్చరర్ గ్యాలరీలో జరుగుతున్న క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్ల కారణంగా ఈ వ్యాధి విపరీతంగా వ్యాపిస్తుందన్నారు. ఊబకాయం, వ్యాయామం లేకపోవడం, మద్యం సేవించడం, ధూమపానం వంటి అలవాట్లు వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఆడవారిలో రొమ్ములో గడ్డలు, గర్భాశయం ముఖ ద్వార క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. క్యాన్సర్ వచ్చినప్పుడు బరువు తగ్గే అవకాశం ఉంటుందని, ఈ లక్షణాలను కలిగిన వారు వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. జిల్లా ఎన్‌సీడీ అధికారిణి హేమలత మాట్లాడుతూ కుటుంబంలో ఒకరికి క్యాన్సర్ సోకితే ఆ కుటుంబం మొత్తం కుంగుబాటుకు లోనవుతుందన్నారు. క్యాన్సర్‌ను జయించాలంటే మానసిక ధైర్యం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో డా.నిఖిత్ నస్రీన్, డా.మంజూషా, డా.తులసిబాయి (డెంటల్), నాగరాజు, ప్రొజెక్షనిస్టు ఖలీల్ ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో మల్లేశ్వరి

ఓర్వకల్లు, జూలై 4: డయేరియాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అలాగే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో మల్లేశ్వరి సూచించారు. గురువారం ఓర్వకల్లులోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ తిప్పన్న అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా జడ్పీటీసీ సభ్యులు రంగనాథగౌడు హాజరయ్యారు. ఈ సమావేశంలో గతంలో చర్చించిన అంశాలు, వాటి పురోగతిపై సమీక్షించారు. ఎంపీడీవో మల్లేశ్వరి, ఎంపీపీ తిప్పన్న, జడ్పీటీసీ రంగనాథగౌడు మాట్లాడుతూ డయేరియా, డెంగ్యూ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో డ్రైనేజీలను శుభ్రపరుస్తూ వేస్టాయిల్, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈలు సునీల్‌బాబు, రామయ్య, శ్రీనివాసులు, రామసుబ్బారెడ్డి, ఏవో సుధాకర్, ఈవోఆర్డీ సుబ్బరాయుడు, ఎంఈవో ఓంకార్ యాదవ్, సర్పంచులు గోవర్ధన్, మోహన్ రెడ్డి, అయ్యస్వామి, రామచంద్రుడు, పెద్ద వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, ఎంపీటీసీలు జీకే చిన్నమ్మ, సరోజమ్మ, పుల్లయ్య, మొల్ల శాభీరున్నిసా, నాగశిరీష, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి సహకరించండి

కర్నూలు(కలెక్టరేట్), జూలై 4: కోడుమూరు నియోజకవర్గం పరిధిలోని కర్నూలు నగర వార్డుల్లో అభివృద్ధికి సహకరించాలని టీడీపీ క్లస్టర్-6 ఇన్‌చార్జి వై.రామేశ్వరరెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38, 39, 40 వార్డుల్లోని పలు కాలనీలలో సరైన రహదారులు లేక ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మామిదాలపాడు ప్రధాన రహదారి నుంచి స్టాంటన్‌పురం మీదుగా గుండ్ల రోడ్డు నుంచి కేసీ కెనాల్ రస్తా వరకు వైసీపీ ప్రభుత్వం నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేసీ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి కాలనీల ప్రజల రాకపోకలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.


నీట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

కర్నూలు(కలెక్టరేట్), జూలై 4: పాత నీట్ పరీక్షను రద్దు చేసి మరలా కొత్త నీట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఐసా, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు గురువారం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషాను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, అబ్దుల్లా, రమణ, సురేంద్ర, రామక్రిష్ణ, శరత్, రంగప్ప, సోమన్న, అశోక్, తిరుమలేష్ పాల్గొన్నారు.

సత్వరమే జీవో117ను రద్దు చేయాలి

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 4: ప్రభుత్వ, ప్రాథమిక విద్యను సర్వనాశనం చేస్తున్న జీవో 117ను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గూడూరు మండలంలోని బూడిదపాడు, నాగులాపురం, పెంచికలపాడు, గుడిపాడ, మునగాల, చనుగొండ్ల గ్రామాల్లో ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతరెడ్డి, జిల్లా కౌన్సిలర్లు సుబ్బరాయుడు, ప్రభాకర్ అయ్యన్న, అబ్దుల్, రహీం పాల్గొన్నారు.

మాస్ మీడియా జిల్లా అధికారిగా శ్రీనివాసులు శెట్టి



కర్నూలు(హాస్పిటల్), జూలై 4: వైద్యఆరోగ్యశాఖలోని జిల్లా మాస్ మీడియా అధికారిగా హెచ్ఈఈవో పి.శ్రీనివాసులు శెట్టిని నియమిస్తూ డీఎంహెచ్‌వో డా.వై.ప్రవీణ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. గత నెల 30వ తేదీ డెమో ప్రమీలదేవి రిటైర్డు కావడంతో ఆమె స్థానంలో శ్రీనివాసులు శెట్టిని నియమించారు. పీవోడీటీటీ విభాగంలో హెచ్ఈఈవోగా పని చేస్తున్న శ్రీనివాసులు శెట్టికి అదనంగా డెమో బాధ్యతలు అప్పగించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు, జులై 4: నగరంలో శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ-1 నాగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సంతోష్‌నగర్, అశోక్ నగర్ 11కెవి ఫీడర్‌ల పరిధిలో 33కెవీ తీగల ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈమేరకు వెంకటరమణకాలనీ, అమీన్‌అబ్బాస్‌నగర్, రామలింగేశ్వరనగర్, అశోక్‌నగర్, లేబర్‌కాలనీ సమీపంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ తెలిపారు.

టీచ్ టూల్ శిక్షణకు డీఏ చెల్లించాలి

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 4: సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాలోని పెద్దపాడు, పత్తికొండ, ఎమ్మిగనూరు, ఆదోనిలో జరుగుతున్న టీచ్ టూల్ శిక్షణకు హాజరవుతున్న విద్యార్థులకు డీఏ చెల్లించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ గురువారం డిమాండ్ చేసింది. జిల్లా డీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు వీజి వెంకట్రాముడు, గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ శిక్షణకు హాజరవుతున్న ఉపాధ్యాయులు 40 కి.మీల దూరంలో ఉన్న శిక్షణ కేంద్రాలకు హాజరవుతున్నారన్నారు. గతంలో పాఠశాలలకు సరఫరా చేసిన ఐఎఫ్‌సీ ప్యానల్స్ శిక్షణ కోసం కర్నూలులోని రవీంద్ర ఇంజనీరింగ్ కాలేజీ, అశోక ఇంజనీరింగ్ కాలేజీ, పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీల్లో పాఠశాలల సహాయకులకు రెండు రోజులు శిక్షణ ఇచ్చారు కానీ, వారికి చెల్లించాల్సిన టీఏ, డీఏలు చెల్లించలేదన్నారు. వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల విధులకు హాజరు కానీ ఉపాధ్యాయులకు మే 21వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు సెలవు రోజులైనందున ఆ కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణిస్తూ పూర్తి జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

కర్నూలు(రూరల్), జూలై 4: సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కర్నూలు జిల్లా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈఏడాది వేసవిలో ప్రయాణీకుల సౌకర్యార్థం కోసం కర్నూలు కొత్తబస్టాండ్‌లోని 11వ ప్లాట్ ఫామ్ వద్ద మంచినీటి సౌకర్యం కల్పించిన దాతలు వెంకటరమణ, ఎంఎల్ఎన్‌మూర్తి, అనంతఅనిల్‌ను ఆర్ఎం శ్రీనివాసులు, డిపో మేనేజర్లు కలిసి శాలువ కప్పి సత్కరించారు. ఆర్ఎం మాట్లాడతూ వారితోపాటు వెంకటన్నమాచార్య సేవా ట్రస్టు ద్వారా రూ.2లక్షలు ఖర్చు చేసి 116రోజుల పాటు నిర్విరామంగా జలప్రసాదం, మజ్జిగను ప్రయాణికులకు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డిపోమేనేజర్లు సర్దార్‌హుస్సేన్, సుధారాణీ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేయించండి

కర్నూలు(రూరల్)జులై 4: కర్నూలు కలెక్టరేట్‌లో ప్రతి మూడవ శనివారం ఎస్సీ, ఎస్టీ, గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేయించాలని లంబాడీ సంఘం జాతీయ నాయకులు ఆర్.యోగేష్ నాయక్ జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు విజ్ఞప్తి చేశారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రంజిత్‌బాషాను గురువారం యోగేష్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మొక్కలు నాటి పూజలు



మొక్కకు పూజలు చేస్తున్న దృశ్యం

గూడూరు, జులై 4: గూడూరు మండలంలోని ఆర్ ఖానాపురం గ్రామంలో దస్తగిరి స్వామి సన్నిధిలో మొక్కలు నాటారు. గురువారం ఆర్ ఖానాపురం గ్రామంలో దస్తగిరి స్వామి వారి సన్నిధిలో మొక్క నాటి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పింజరి సుభాను, పింజరి దస్తగిరి, సుమన్‌బాబు, సర్పంచ్ మునిస్వామి, మన్యంకొండ, కృష్ణ, లోకేశ్వర్ రెడ్డి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి రంగా 77వ జయంతి



వంగవీటి రంగా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న రోపా నాయకులు

కర్నూలు(రాజ్‌విహార్ సర్కిల్), జూలై 4: నగరంలోని రాయల్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (రోపా) సంస్థ ఆధ్వర్యంలో గురువారం పేద వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్‌రంగా 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు. నగరంలోని రోపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రంగా జయంతి కార్యక్రమంలో తొలుత రంగా చిత్రపటానికి పుష్పమాలలు వేసి రోపా నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రోపా నాయకులు మాట్లాడుతూ వంగవీటి మోహన్‌రంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచి తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో రోపా కన్వీనర్ కోనేటి చంద్రబాబు, అధ్యక్షుడు డాక్టర్ కొట్టే చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి గన్నపురెడ్డి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు చింతలపల్లి రామకృష్ణ, ప్రొఫెసర్ జీఎస్ రంగనాయకులు, యువ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి వెంకటేశ్వర్లు, జనసేన జిల్లా నాయకుడు కొణిదెల శ్రీనివాస్, న్యాయవాదులు గురుప్రసాద్, కంచెర్ల రవీంద్ర, కప్పట్రాళ్ల హేమలత, రామచంద్ర తదితరులు పాల్గొని ప్రసంగించారు.

చంద్రబాబుకు మంచి ఆరోగ్యం ప్రసాదించాలి

చండీ హోమం చేసిన సోమిశెట్టి వెంకటేశ్వర్లు



చండీ హోమం చేస్తున్న టీడీపీ నాయకులు

కర్నూలు(అర్బన్), జూలై 4: చంద్రబాబు రామరాజ్యంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. గురువారం సోమిశెట్టి తన నివాసంలో చండీ యాగం చేశారు. తెలుగుదేశం శ్రేణులు, కుటుంబ సభ్యులతో కలిసి వేద పండితులతో హోమం చేశారు. కార్యక్రమంలో తెలుగుయువత ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, రాష్ట్ర కార్యదర్శులు నంద్యాల నాగేంద్ర, వై. నాగేశ్వర రావు యాదవ్, నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు లగిశెట్టి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

దాడులను ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే కాటసాని

కల్లూరు, జులై 4: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులపై దాడులను ప్రోత్సహిస్తోందని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం తన స్వగృహంలో కల్లూరు, ఓర్వకల్లు వైసీపీ నాయకుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాణ్యం నియోజకవర్గం పరిధిలోని వైసీపీ నాయకులను కూటమి నాయకులు టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని, వీటిని తాము సహించమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులపై జరుగుతున్న దాడులను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కూటమి నాయకుల దాడిలో గాయపడిన 11 మంది వైసీపీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రూ.50 వేలు ఆర్థిక సహకారం అందించారు. కార్యక్రమంలో కల్లూరు ఎంపీపీ బి.శారద, కల్లూరు మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య, కొంగనపాడు కేశవరెడ్డి, కార్పొరేటర్ ఈ.నారాయణరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

300 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

కోడుమూరు (రూరల్), జూలై 4: కోడుమూరు సెబ్ స్టేషన్ పరిధిలో గురువారం జరిపిన దాడుల్లో బెల్లం ఊట ధ్వంసం చేసి, నాటుసారా సీజ్ చేసినట్లు సెబ్ సీఐ రామాంజనేయులు తెలిపారు. చిట్యాల గ్రామ శివారులో రంగన్న అనే వ్యక్తి నాటుసారా తయారు చేస్తుండగా 300 లీటర్ల బెల్లం ఊట, 10 లీటర్ల నాటుసారా ధ్వంసం చేశామని ఆయన చెప్పారు. అలాగే నరసాపురంలో మాల రామాంజనేయులు అనే వ్యక్తి నుంచి 15 లీటర్ల నాటుసారా సీజ్ చేశామన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. దాడుల్లో సెబ్ ఎస్ఐ అలీబేగ్ సిబ్బంది హనుమంతు, వెంకటేష్‌నాయక్, అన్సార్ బాష, వీరుపాక్షిరెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు ● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

1బీ లాక్‌పై వివరణ ఇవ్వండి

రీ సర్వే భూముల కథనంపై స్పందించిన జాయింట్ కలెక్టర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆలూరు, జూలై 4: రీసర్వే జరిగిన గ్రామాల్లో 1-బీ అడంగల్ మంజూరుకు లాక్ పడిందని, దీంతో రైతులకు బ్యాంక్‌లు రుణాలు ఇవ్వడం లేదని గురువారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్పందించారు. ఆలూరు తహసీల్దార్ చంద్రశేఖర్‌కు నేరుగా ఫోన్ చేశారు. ఎందుకు 1-బీ రావడం లేదో విచారించి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. దీంతో ఆలూరు మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఈ సమస్య ఉందా... అని జేసీ ఆరా తీశారు. దీంతో ఆలూరు తహసీల్దార్ చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ రజినీకాంత్ రెడ్డి, ఆర్ఐ బసవన్న గౌడ్ గ్రామాల వారీగా వీఆర్‌వోలతో సమీక్షించారు. ప్రభుత్వ అసైండ్ భూములకు మాత్రమే అధికంగా ఈ సమస్య ఉందని, సమస్యను పరిష్కారం చేయాలని రైతులు కూడా విన్నవించారని తహసీల్దార్ వివరణ ఇచ్చారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు.

కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆదోని టౌన్, జూలై 4: విజయవాడలో బీజేపీ ఆర్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడంపై నిరసనగా గురువారం పట్టణంలోని భీమాస్ సర్కిల్లో రాస్తారోకో నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు దిలీప్‌దోక మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశంలో రాహుల్ గాంధీ హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. మణిపూర్‌లో జరిగిన ఊచకోత సంఘటనలు బీజేపీ హయాంలో జరగడాన్ని వీరు గుర్తు చేశారు. పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం దేశానికి చేసిందేమీ లేదని, రాహుల్ గాంధీ మాటలను వక్రీకరిస్తూ అలజడి సృష్టించడమే బీజేపీ ధ్యేయంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ రావు, పట్టణ అధ్యక్షుడు సాయినాథ్, రామకృష్ణారెడ్డి, దేవిశెట్టి పాల్గొన్నారు.

మఠం భూముల జోలికి వస్తే చర్యలు



కల్లుమఠం పీఠాధిపతిని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

ఆదోని టౌన్, జూలై 4: కల్లుమఠంకు చెందిన భూములు కొన్ని అన్యాక్రాంతం కావడం ఎంతో విచారకరమని, వాటి వివరాలను అందిస్తే విచారణ జరిపి మఠానికి చెందిన భూములను తిరిగి మఠానికే చెందేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. గురువారం ఆయన కల్లుమఠం పీఠాధిపతి గురుసిద్ధ దేవరును కలిసి ఆయన ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేను పీఠాధిపతి గురు శిద్ద దేవరు శాలువతో సన్మానించారు. వీరశైవ సంఘం పెద్దలు సుగురప్ప, దేశాయ్ చంద్రన్న, మరియాని చెన్నబసప్ప పాల్గొన్నారు.

సచివాలయ కార్యదర్శులతో ఎమ్మెల్యే సమావేశం

పట్టణంలోని సచివాలయాలకు చెందిన కార్యదర్శులతో కౌన్సిల్ హాల్లో మునిసిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పాల్గొని మాట్లాడారు. సిబ్బందిపై ఎలాంటి రాజకీయ ఒత్తిడులు లేకుండా చూస్తానని, ఎక్కడైనా అక్రమాలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అసిస్టెంట్ కమిషనర్. అనుపమ, ఎంఈ వెంకట చలపతి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

ఫోటో 04.07.2024 వైఎంజి టౌన్ :1 మాట్లాడుతున్న కమీషనర్ గంగిరెడ్డి

అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

ఎమ్మిగనూరు, జూలై 4: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రటానికి అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. గురువారం పట్టణంలోని ఎస్ఎంఎల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు క్రాంతికుమార్, న్యూటన్ రాజు, కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో అతిపిన్న వయసులోనే పాల్గొని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆ మహనీయుడి నుంచి అకుంటిత సాహసం, త్యాగదీక్ష, ఏకాగ్రత, సచ్చీలతలను విద్యార్థులు నేర్చుకోదగినదని సూచించారు.

నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు : బీవీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

గోనెగండ్ల, జూలై 4: టీడీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతుందని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానికంగా రెండు రోజుల్లో ఓహెచ్ఆర్ ట్యాంక్‌ల నిర్మాణానికి భూమి పూజ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించి ఎస్ఎస్ ట్యాంక్ నీటి సామర్థ్యం, ఎంవీఎస్ స్కీమ్ పనుల గురించి ఆరాతీశారు. గ్రామంలో 20 రోజుల్లో పారిశుధ్య సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ ఐదేళ్లలో ఎన్ని కిలోమీటర్లు సీసీ రోడ్లువేశారని పీఆర్ అధికారులను ప్రశ్నించగా.. అందుకు మండలంలో 2.5 కిలోమీటర్ల మేర రోడ్లు వేశామని సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ సాంబయ్య, పీఆర్‌డీఈ చంద్రశేఖర్, ఏఈలు శ్రీనివాసుల రెడ్డి, శివశంకర్, తహసీల్దార్ పార్వతి, ఎంపీడీవో సోనిబాయి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ, పత్తికొండ

బహిరంగ వేలం ప్రకటన

వ్యవసాయ మార్కెట్ యార్డ్ పత్తికొండ నందు ఖాళీగా ఉన్న 16 షాపులను నెలసరి అద్దె ప్రాతిపదికన బహిరంగవేలం ద్వారా కేటాయించబడును. యార్డ్ నందు లైసెన్సు కలిగి ఉన్న దళాల వ్యాపారస్తులు మరియు షాపులు మిగిలి నచో బయట వ్యాపారస్తులకు కేటయించబడును.

ధరఖాస్తు రుసుము రూ. 500/-

ధరవత్తు (డిపాజిట్) రూ.10,000/- (డిపాజిట్ డి.డి. రూపంలో Secretary Agricultural Market Committee, Pattikonda వారి పేరు మీద తీయవలెను)

ధరఖాస్తులు ఇచ్చు తేది: 05-07-2024 నుండి 10-07-2024 వరకు


బహిరంగ వేలం తేది: 12-07-2024 మధ్యాహ్నం12:00గంటలకు శ్రీయుత సంయుక్త సంచాలకులు మార్కెటింగ్ శాఖ, కడప వారిచే వేలం నిర్వహించబడును.

ఇతర వివరముల కొరకు కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

శ్రీ ఎ. నారాయణ మూర్తి, పర్సన్-ఇన్-ఛార్జ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పత్తికొండ

శ్రీ ఆర్. కర్నలీస్, కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పత్తికొండ

కొండకోనల్లో కోసిగి



కోసిగి, జూలై 4: చుట్టూ కొండలు.. మధ్య పచ్చటి ప్రకృతి అందాలు.. కొండల మధ్య నుంచి వీచే గిలిగింతలు పెట్టే చిరుగాలులు చక్కటి అహ్లాదాన్ని పంచుతూ కోసిగి అందాలు కనువిందు చేస్తాయి. ఈ గ్రామం చెట్ల మధ్య పచ్చదనంతో చూపరులను కట్టిపడేస్తుంది. మూడు కొండల మధ్య పచ్చదనంతో కళకళలాడుతూ ఆనందాన్ని పంచుతుంది. గ్రామం చుట్టూ తిమ్మప్పకొండ, బసవన్న కొండ, రంగప్ప కొండల మధ్యలో ఉండే ఈ గ్రామ పరిసరాలు ప్రశాంతమైన, సుందరమైన, అహ్లాదకరమైన ఆనందాన్ని పంచుతాయి. కొండలపై ఉన్న పచ్చదనంతో కలిసి కోసిగి గ్రామమంతా విస్తరించిన పచ్చని చెట్లు, పంట పొలాల పైర్లు మనస్సును పరవశింపజేస్తాయి. తిమ్మప్పకొండపై నుంచి కోసిగి ఎరియల్ వ్యూ పర్యాటక ప్రేమికులను ఇట్టే కట్టి పడేస్తుంది. ముఖ్యంగా కోసిగిలోని 1, 2, 3, 4, 9 వార్డుల్లో విస్తరించిన గృహాలు పచ్చని చెట్ల మధ్య కొండపై నుంచి చూస్తే చూపరులను ఆకర్షిస్తుంది. 9వ వార్డులోని బాలురు, బాలికల ఉన్నత పాఠశాల, ఇంటిగ్రేటెడ్ హాస్టల్, హాస్పిటల్, రేణుకా ఎల్లమ్మ, చౌడేశ్వరి దేవాలయం, రైల్వేస్టేషన్, పోలీస్‌స్టేషన్ అన్నీ ఫొటోలో కనిపిస్తుండటంతో కోసిగి అందాలు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి.

వెనకబడిన ప్రాంతాల కోసమే సంపూర్ణత అభియాన్

- ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి. పిలుపు



హొళగుందలో మాట్లాడుతున్న జడ్పీసీఈవో నాసర రెడ్డి

హొళగుంద, జూలై 4: వెనకబడిన ప్రాంతాల అభ్యున్నతి కోసమే సంపూర్ణత- అభియాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం సంపూర్ణత-అభియాన్ ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి అయోగ్ సంస్థ నిర్వహించిన వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఏర్పాటు చేసిన (అస్పిరేషనల్ బ్లాక్స్) సంపూర్ణత అభియాన్ కార్యక్రమం కోసం గత డిసెంబర్ ఢిల్లీకి వెళ్లినట్లు తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 53 మండలాలు ఉండగా హొళగుంద, మద్దికేర, చిప్పగిరి మండలాల ఎంపికయ్యాయన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో మొదటి దశలో భాగంగా ఆరు అంశాల్లో గర్భిణీ స్త్రీల యాంటినేటల్ రిజిస్ట్రేషన్, మధుమేహానికి, హైపర్ టెన్షన్‌కు సంబంధించిన పరీక్షలు, ఐసీడీఎస్ ప్రోగ్రాం కింద న్యూట్రిషన్ తీసుకుంటున్న గర్భిణుల, వ్యవసాయం మీద ఆధారపడుతున్న రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల జనరేషన్, రివాల్వింగ్ ఫండ్ అందుకున్న స్వయం సహాయక సంఘాలను మరింత ఎక్కువ సంఘాలుగా పెంపొందించడం, గ్రామస్థాయిలోనే డిజిటల్ సేవలను అందించడం అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశమని జెడ్పీసీఈవో వివరించారు. అనంతరం విద్యార్థులు, ఆశావర్కర్లు అధికారులతో కలిసి జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడి ఎంపీడీఓ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఓ హిమాప్రభాకర్ రాజు, డీఈఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం బాషా, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసులు, డీఎల్‌డీవో నాగేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి, ఎంపీడీవో ఆజాద్ అహ్మద్, సర్పంచు రంగమ్మ, ఎంపీపీ నూర్జహాన్ బీ, జడ్పీటీసీ బుజ్జమ్మ, ఏబీపీ రవిశంకర్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

- జిల్లా వ్యాప్తంగా విద్యార్థి, ప్రజాసంఘాల నాయకుల ప్రదర్శనలు, నిరసనలు

నీట్ పరీక్ష లీకేజీకి నిరసనగా విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల జేఏసీ, ప్రజాసంఘాలు గురువారం చేపట్టిన దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ జిల్లాలో విజయవంతమయ్యింది. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీడీఎస్‌వో, బీడీఎస్ఎఫ్, ఆర్‌పీఎస్ఎఫ్ నాయకులు విద్యాసంస్థల దగ్గరకు వెళ్ల బంద్ చేయించి ఆయా పట్టణాలు, మండల కేంద్రాల్లో ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పజెప్పాలని, పీహెచ్డీ అడ్మిషన్ల కోసం నెట్ విధానాన్ని తొలగించాలని,



ఆదోనిలో విద్యార్థి సంఘాల నాయకుల రాస్తారోకో

నీట్‌పైన సమగ్ర విచారణ జరిపించి, రద్దు చేసి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని.. ఇందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. - (ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

సీటు ఇవ్వాల్సిందే..!

మద్దికెర, జూలై 4: ప్రభుత్వ నిబంధనల మేరకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చేరాలంటే ఆన్‌లైన్ చేసుకోవాలి. తర్వాత జిల్లా అధికారులు జాబితాను విడుదల చేస్తారు. అయితే పాఠశాలలో సీటు రాకపోవడంతో ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, తమ వారికి సీటు ఇవ్వాల్సిందేనని ఒత్తిడి తెస్తుండడంతో ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు. మద్దికెర కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు 6 నుంచి 10వ తరగతి వరకు, ఇంటర్ వరకు విద్య ఉంది. పాఠశాలలో మొత్తం 360 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ ఏడాది 6వ తరగతి ప్రవేశానికి 40 సీట్లుకు గానూ 140 మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. సీటు వచ్చిన విద్యార్థినులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి పాఠశాలలో చేర్పించుకుంటున్నారు. దీంతో సీటు రాని వారు నాయకులను, ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తున్నారు. కొంత మంది పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్నారు. మరికొంత మంది ఫోన్ల ద్వారా ఒత్తిడి తెస్తున్నారు. మాకు ఎలాగైనా సీట్లు ఇవ్వాల్సిందేనని భీష్మించడంతో అధికారులకు ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఉంది. ప్రభుత్వ నిబంధనల మేరకు కస్తూర్బాలో అదనంగా 6వ తరగతి ప్రవేశాలకు ఎవరినైనైనా తీసుకోవాలంటే కలెక్టర్ ఉత్తర్వులు తప్పనిసరి. దీంతో తామేమీ చేయలేమని చెబుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి కస్తూర్బాలో కొన్ని సీట్లు పెంచాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



మద్దికెర కస్తూర్బా పాఠశాల

ప్రధానోపాధ్యాయుడు సస్పెండ్

కౌతాళం, జూలై 4: మండల పరిధిలోని వల్లూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గురువారం డీఈఓ శ్యాముల్ విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ఎంఈఓ శోభారాణి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలకు సక్రమంగా విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాఠశాల హెచ్ఎం వెంకటేష్‌పై గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారించి నివేదికను డీఈఓకు అందజేయగా డీఈఓ హెచ్ఎం వెంకటేష్‌ను సస్పెండ్ చేసినట్లు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

ఆస్పరి, జూలై 4: రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు 12 పీఆర్‌సీ అమలు చేయాలని జిల్లా ప్రధాన కర్యాదర్శి నవీన్ పటేల్ అన్నారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో వివిధ ప్రాథమిక పాఠశాలల యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రంగన్న, ప్రధాన కార్యదర్శి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ పీఆర్సీ బకాయిలను, డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వ వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తూ ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ జీవో నెంబర్ 17ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శిలు, దేవపాల్ నర్సింలు, నాయకులు కృష్ణమూర్తి, మోదిన్, భాష, సుధాకర్, ఖలీల్, చంద్రపాల్ పాల్గొన్నారు.

మండలానికి ఐదు ట్రాక్టర్లు మంజూరు

చిప్పగిరి, జూలై 4: స్వచ్ఛ భారత్ పథకం కింద చిప్పగిరి మండలానికి ఐదు ట్రాక్టర్లను మంజూరు చేసింది. రామదుర్గం, నగరుడిన, నేమకల్, బెల్‌లోన, చిప్పగిరి గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు వచ్చాయి. ఈ ట్రాక్టర్లను గ్రామపంచాయతీ అవసరాలకు ఉపయోగించుకోవాలని బాలన్న సర్పంచులకు సూచించారు. త్వరలో ఈ ట్రాక్టర్లకు తాగునీటి ట్యాంకర్లు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ నిధులతో ట్రాలీలు ఏర్పాటు చేసుకొని చెత్తాచెదారం తరలించేందుకు ఉపయోగించుకోవచ్చు అన్నారు. పంచాయతీ అవసరాలు తప్ప ఇతర వాటికి ఈ ట్రాక్టర్లను ఉపయోగించుకోకూడదని ఆయన హెచ్చరించారు.

చోరీ చేస్తూ పట్టుబడిన దొంగ

- రూ.2లక్షల నగదు, బంగారుతో పారిపోయిన మరో దొంగ
- పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత

ఆలూరు, జూలై 4: పట్టణంలోని మఠ్రిస్వామి మఠం సమీపంలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఊరుకుందమ్మ తన కుమారులతో కలసి మిద్దెపై పడుకుని ఉండగా.. ఇంట్లోకి చొరబడిన ఇద్దరు దొంగలు బీరువాలో దాచి ఉంచిన రూ.2లక్షల నగదు, 3 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్తుండగా స్థానికులు చూసి కేకలు వేస్తూ వెంబడించడంతో ఒక్క దొంగ పట్టుబడగా, మరో దొంగ నగదు, బంగారంతో తప్పించుకుపోయాడు. పట్టుబడిన దొంగను కర్రలతో దేహశుద్ధి చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో దొంగను అదుపులోకి తీసుకొని ఆస్పత్రిలో చేర్పించారు. పట్టుబడిన దొంగ గుల్బర్గాకు చెందిన వాడని, మొత్తం ఎంత మంది గ్యాంగ్ ఉన్నారో.. గతంలో జరిగిన దొంగతనాల్లో వీరి హస్తం ఏమైనా ఉందా.. అనే కోణంలో విచారిస్తున్నామని ఆలూరు ఎస్ఐ ఓబులేశ్ తెలిపారు.

సీఐ, ఎస్ఐలకు ఎస్పీ ప్రశంస



ఎస్పీ చేత ప్రశంసా పత్రాలు అందుకుంటున్న ఎస్ఐలు

ఆదోని రూరల్, జూలై 4 : సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి సంఘటనలకు తావు ఇవ్వకుండా సక్రమంగా విధులు నిర్వహించినందుకు ఎస్పీ కృష్ణకాంత్ రూరల్ పరిధిలో ఉన్న సీఐ నీరంజన్‌రెడ్డి, ఎస్ఐలు శ్రీనివాసులు, ఎర్రి స్వామి, పీరయ్యలను సన్మానించడంతోపాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎస్పీ ప్రశంసతో తమకు బాధ్యత మరింత పెరిగిందని, రూరల్ పరిధిలో ఎలాంటి సంఘటనలు జరగకుండా విధులు నిర్వహిస్తామని సీఐ, ఎస్ఐలు తెలిపారు.

రమణీయం ప్రహ్లాదరాయుల రజిత రథోత్సవం

మంత్రాలయం, జూలై 4 : రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయులు రజిత రథంపై గురువారం భక్తులకు దర్శనం ఇచ్చారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆశీస్సులతో పండితులు బృందావనంకు ప్రత్యేక పూజలు చేశారు. రజిత రథంను వివిధ పుష్పాలతో అలంకరించి పండితుల మంత్రోచ్చరణాలు, మంగళ వాయిద్యాల మధ్య ఊరేగించారు. అనంతరం ఊంజల మంటపంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయులను అదిష్టించి ఊంజలసేవ నిర్వహించారు.

శ్రీ మఠం అన్నదానానికి రూ.లక్ష విరాళం : రాఘవేంద్రస్వామి మఠానికి బెంగుళూరుకు చెందిన ప్రసన్నకుమార్ రెడ్డి అనేభక్తుడు రూ.50వేలు, తుమ్కూరుకు చెందిన స్వరూప్‌దేవ్ రూ.50వేలు అన్నదానానికి విరాళం ఇచ్చినట్లు మఠం మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి తెలిపారు.

రాఘవేంద్రుని సన్నిధిలో ఆదోని అడిషనల్ జిల్లా జడ్జీ : రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఆదోని అడిషనల్ జిల్లా జడ్జి పీజే సుధ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. మఠం అధికారులు ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, వెంటేష్ జోషి, ఐపీ నరసింహమూర్తి ఘనంగా స్వాగతం పలికారు. ఈమె వెంట మంత్రాలయం ఎస్ఐ గోపీనాథ్, శ్రీపతి ఆచార్, బిందు మాధవ్, వ్యాసరాజార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయండి

కౌతాళం, జూలై 4 స్థానిక జంగాల కాలనీలో విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరినా ప్రయోజనం లేకుండా పోయిందని కాలనీవాసులు నిర్మల, నరసప్ప తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ ఇంటికి విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను చాలాసార్లు కోరామని, రెండు నెలల క్రితం విద్యుత్ స్తంభాన్ని అక్కడ ఉంచారేకానీ నేటి వరకు స్తంభాన్ని పాతకపోవడంతో కర్రల సాయంతో తామే వినియోగించుకుంటున్నామని తెలిపారు. అధికారులు స్పందించాలని కోరారు.

సంక్షిప్తం

మాంసం విక్రయదారులతో కమిషనర్ సమీక్ష

ఎమ్మిగనూరు టౌన్, జూలై 4 : స్థానిక మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన శానిటేషన్ విభాగం సమీక్ష సమావేశంలో భాగంగా కమిషనర్ గంగిరెడ్డి పలు సూచనలు చేశారు. అందులో భాగంగా మాంసం విక్రయదారులతో మాట్లాడుతూ పరిశుభ్రత పాటిస్తూ మాంసం నుంచి వచ్చే వ్యర్థాలను విచ్చలవిడిగా షాపుల ఎదుట పడేయకుండా వాటికి ఒక డబ్బాను వాడాలి అని షాపు యజమానులకు సూచించారు.

హాస్టళ్లను పునరుద్ధరించాలి

దేవనకొండ ,జూలై 4 : మండల కేంద్రంలోని డీఎస్సీ హస్టల్ ,తెర్నేకల్ లో ఎస్సీ బాలుర హాస్టల్‌ను పునరుద్ధరించాలని మాజీ ఎంపీటీసీ నర్సారావ్ ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షకార్యదర్శులు భాస్కర్, మధు కోరారు. మండలంలో వసతి గృహాలు లేకపోవడంతో విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి సీట్లు దొరకక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రెండు హాస్టల్‌లను తిరిగి ప్రారంభించాలని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏఎస్‌డబ్ల్యూఓకు వినతి పత్రం అందజేశారు. నాయకులు రామాంజినేయులు కోమేష్ ఉన్నారు.

ఉపాధి వేతనాలను మంజూరు చేయాలి

దేవనకొండ ,జూలై 4 : రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనాలను మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్ అన్నారు. వేసవిలో మండుటెండను సైతం లెక్కచేయక ఉపాధి పనులు చేస్తే నేటి వరకు వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. వెంటనే కూలీల ఖాతాలకు జమచేయాలని ఈఓపీఆర్‌డీ సూర్యనారాయణకు విన్నతి పత్రం అందజేశారు. మండల ఉపాధ్యక్షుడు యూసుఫ్‌బాషా, అశోక్, శ్రీనివాసులు, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

ఆదోని (అగ్రికల్చర్) జూలై 4: రాష్ట్రంలో బీసీ కులాలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి నాయుడు అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ముఖ్యనాయకులో మాట్లాడుతూ నామినేటెడ్ పదవులలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని, బీసీ హాస్టల్‌లకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు దేవిశెట్టి ప్రకాష్, బండారి రాజేశ్వరరావు, శ్రీనివాసులు, డాక్టర్ సోమశేఖర్, వీరభద్ర, మల్లేశ్వరప్ప, ఊరుకుంద పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై దృష్టి సారించండి

మంత్రాలయం, జూలై 4: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కారానికి కృషి చేయాలని మంత్రాలయం టీడీపీ నాయకులు రాఘవేంద్రరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మాధవరం గ్రామంలో తన నివాసంలో సచివాలయ ఉద్యోగులు రాఘవేంద్రరెడ్డిని కలిసి పూలమాలలు, శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల కోసం సచివాలయాలకు వచ్చే ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలు విని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. టీడీపీ నాయకులు రఘునాథరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

జొన్నగిరి ఎస్ఐగా చంద్ర బాధ్యతలు

తుగ్గలి, జూలై 4: రెండేళ్ల నుంచి జొన్నగిరి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహించిన రామాంజనేయులు బదిలీపై వీఆర్‌కు వెళ్లగా ఆయన స్థానంలో కర్నూలు ఎస్‌బీ నుంచి ఎస్ఐ చంద్ర బాధ్యతలు తీసుకున్నారు. గురువారం ఎస్ఐ రామాంజనేయులును పోలీసు సిబ్బంది, మాజీ ఎంపీపీ కొమ్మె వెంకటేశ్, టీడీపీ నాయకులు బాలన్న, రవియాదవ్ ఘనంగా సన్మానించారు

టీడీపీతోనే శెట్టి బలిజల అభివృద్ధి

తుగ్గలి, జూలై 4: టీడీపీ ప్రభుత్వంలోనే శెట్టి బలిజలు అభివృద్ధి చెందుతారని టీడీపీ నాయకులు నీలి బలరాముడు, నాగరాజు అన్నారు. గురువారం జొన్నగిరిలో వారు విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ గతంలో కార్పొరేషన్‌రుణాలు అందించి శెట్టి బలిజలను ఆర్థికంగా ఆదుకుందని, ఇప్పుడు కూడా గతంలో మాదిరిగానే కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని కోరారు.

గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి

తుగ్గలి, జూలై 4: వైసీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన తండాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని, టీడీపీ ప్రభుత్వంలోనే గిరిజనుల అభ్యున్నతి సాధ్యమని మాజీ సర్పంచు రాముడు నాయక్, వెంకట నాయక్ అన్నారు. గురువారం లక్ష్మితండాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో అన్ని గిరిజన తండాలకు రహదారులు వేసి తాగునీటి సమస్య పరిష్కరించారని గుర్తుచేశారు. గతలో మాదిరిగానే టీడీపీ సంక్షేమంతో పాటు అబివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. టీడీపీ నాయకులు హనుమంతు నాయక్, మీటే నాయక్, జాలే నాయక్ పాల్గొన్నారు.

డెంగీపై అప్రమత్తత అవసరం

గోనెగండ్ల, జూలై 4: డెంగీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యురాలు రంగరవళి అన్నారు. గురువారం మండల కేంద్రంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బందితో డెంగీ వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగింది. డాక్టర్ రంగరవళి మాట్లాడుతూ గోనెగండ్లలో ఇదివరకు పిల్లవాడికి డెంగీ వ్యాధి సోకిందని అందుకు గాను ప్రజలు తమ ఇంటి దగ్గర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారికి కృషి

ఎమ్మిగనూరు, జూలై 4: మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారికి కృషిచేస్తానని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం పారిశుధ్య కార్మికులు ఎమ్మెల్యే బీవీని కలిసి ఎన్నికల్లో విజయం సాధించినందుకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు సాల్మాన్, శివకృష్ణ, ఎల్లప్ప, నాగరాజు, ప్రతాప్, రవి, రాముడు, తిక్కయ్య పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

17 మందికి గాయాలు

నందవరం, జూలై 4: జోహరాపురం గ్రామంలో పొలం తగాదాలో ఇరు వర్గాలు ఘర్షణ పడగా 17 మందికి గాయాలైనట్లు ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు. గురువారం రాత్రి ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. గతంలో పొలం విషయంలో ఇరు వర్గాలకు తగాదా ఉందన్నారు. సర్వే నెంబర్ 6బీలో పక్కనే పొలాలు ఉన్నాయని, 60 సెంట్ల దాకా ఆక్రమించుకున్నారని తెలిపారు. ఇరువురికి మనస్పర్థలు రావడంతో ఇరువర్గాలు కట్టెలు, కొడవళ్లతో ఘర్షణ పడగా 17 మంది గాయపడ్డారని, వారిని ఎమ్మిగనూరు ప్రభుత్వ అసుపత్రికి తరలించగా మొరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారని తెలిపారు.

117 ఉత్తర్వులు రద్దు చేయాలి

నందవరం, జూలై 4: 3,4,5 తరగతుల విలీనానికి సంబంధించిన 117 ఉత్తర్వులు రద్దు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ బసవరాజు డిమాండ్ చేశారు. గురువారం మండలంలో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 117 ఉత్తర్వులు ప్రకారం 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం వలన గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది విద్యార్థులు విద్యకు దూరమైయ్యే పరిస్థితి నెలకుంటుందని పేర్కొన్నారు.